తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్షం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
27 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 53
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# స్థానిక ఎన్నికల కసరత్తులో సీఎం రేవంత్



- త్వరగా పూర్తి చేసేలా కార్యాచరణకు సిద్ధం
- స్థానిక ఎన్నికలపై అధికారులతో సమీక్ష
- త్వరలోనే వివరాలు వెల్లడించనున్న ప్రభుత్వం

**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియడం, బడ్జెట్ సమావేశాలు కూడా ముగింపునకు రానుండడంతో ఒకటి రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. దీనికితోడు వాతావరణం కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు -మిగతా 2 లో



## నేడు నీతి ఆయోగ్ సమావేశం




### ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ
### భేటీని బహిష్కరించిన సిఎం రేవంత్

**న్యూఢిల్లీ,** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారంనాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని -మిగతా 2 లో



## కవిత జ్యుడీషియల్ కస్టడీ 31 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ,**
ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వారు దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వీరి రిమాండ్‌ను ఈ నెల 31 వరకు పొడిగించింది. మరోవైపు సీబీఐ దాఖలు చేసిన కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కావేరీ బవేజా గురువారం రాత్రి రిమాండ్‌ను ఆగస్టు 8 వరకు -మిగతా 2 లో



## కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు

- పపులు మీరు ఆన్ చేస్తారా..మమ్ములను చేయమంటారా?
- అసెంబ్లీ ముగిసేలోగా కాళేశ్వరం పంపులు ఆన్ చేయండి
- లేకుంటే రైతులతో వచ్చి మేమే ఆన్ చేస్తాం
- కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు
- రోజుకు 2 టిఎంసిలు ఎత్తి పోసే అవకాశం
- ప్రాజెక్టులను నీటితో నింపితే కరువుండదు
- కాళేశ్వరంపై సర్కార్‌కు కెటిఆర్ అల్టిమేటమ్
- బిఆర్ఎస్ బృందంతో కలసి పంపుహౌజుల పరిశీలన

**తరంగాలు-హైదరాబాద్,**
వచ్చే నెల 2వ తేదీలోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే -మిగతా 2 లో

# సైనికుల త్యాగాలను దేశం మరవదు



- ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
- కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి
- పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు
- షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం

**తరంగాలు-లద్దాఖ్,**
దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. -మిగతా 2 లో



## కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై తప్పుడు ప్రచారం

-బిజెపి ఎంపీ రఘునందన్ రావు

**హైదరాబాద్,**
కేంద్రం బడ్జెట్ కేటాయింపులపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిజెపి ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా కేటాయింపులు జరిగాయన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఆలోచన విధానం ఒక్కటేనన్నారు. జెండాలు మాత్రమే మారాయని...విధానాలు మారలేదని విమర్శించారు. మార్పు అంటే బీఆర్ఎస్ మ్మెల్యేలు కాంగ్రెస్ లోకి రావడమేనన్నారు. తెలంగాణకు కేంద్రం ఎన్ని నిధులు -మిగతా 2 లో

# ఇంతగొప్ప బడ్జెట్ ఎప్పుడైనా పెట్టావా కేసిఆర్



- దేశంలోనే చరిత్ర సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం
- కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మాట్లాడడం లేదో తెలియదా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

**తరంగాలు-నల్గొండ,**
భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. -మిగతా 2 లో



## రైతురుణమాఫీపై కొత్త తంటా

- ఇచ్చిన డబ్బులు మిత్తిలకే పోతున్నాయి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**తరంగాలు-హైదరాబాద్,**
రైతు రుణమాఫీ విషయంలో ఇచ్చిన మాట తప్పి.. ఆలస్యం చేయడం వల్ల రైతులకు కొత్త సమస్యలు మొదలయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఏడు నెలల వడ్డీపై రైతులను బ్యాంకులు వేధిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంపై -మిగతా 2 లో

# స్థానిక ఎన్నికల కసరత్తులో సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

అనుకూలంగా ఉంది. దీంతో ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడే ఎన్నికల్లో లబ్ది పొందాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వచ్చే నెలలో అంటే ..మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుందని తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నం దున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగష్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు. ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని అధికారులను సీఎం ప్రశ్నించారు. కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

# కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు

(మొదటి తరువాయి)

50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే తలంపుతో పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మి పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు. 'దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్‌ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్‌ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థ్యం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వంరం దగ్గర గోదవారి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని అన్నారు. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దామని అన్నారు.

# సైనికుల త్యాగాలను దేశం మరవదు

(మొదటి తరువాయి)

అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్ధానికి లద్ధాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు.

# ఇంతగొప్ప బడ్జెట్ ఎప్పడైనా పెట్టావా కేసిఆర్

(మొదటి తరువాయి)

ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్‌ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్‌ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్‌ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమే నిదర్శనమని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. దక్షిణ తెలంగాణ లోని ప్రాజెక్టుల పూర్తికి పెద్ద ఎత్తున నిధుల కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎస్‌ఎల్బీసీ సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వె÷–లలెముల, పాలమూరు– రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజె క్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధికి 29 వేల కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బికి 7,315 కోట్ల రూపాయల కేటాయించినట్లు చెప్పారు.

# నేడు నీతి ఆయోగ్ సమావేశం

(మొదటి తరువాయి)

శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెలువడింది. అయితే ఈ భేటీని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయానికి నిరసనగా ఈ నిర్నయం తీసుకున్నారు. ఎపి సిఎం చంద్రబాబు సమావేశం కోసం డిల్లీకి బయలుదేరారు. 'వికసిత్ భారత్‌అ2047' అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించనుంది. వికసిత్ భారత్ అ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం, గ్రామీణ–పట్టణ జనాభా జీవన ప్రమాణాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జీడీపీతో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశిరచుకుంది. 2047 నాటికి ఈ లక్ష్యం సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొలాబొరేటివ్ అప్రోచ్ ఉండేలా నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించి, ఈ విజన్ సాకారానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనుంది.

# కవిత జ్యుడీషియల్ కస్టడీ

## 31 వరకు పొడిగింపు

(మొదటి తరువాయి)

పొడిగించారు. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు.

కవితపై చార్జిషీటులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మద్యం పాలసీ రూపకల్పనలో ప్రధాన సూత్రధారి కవిత అని సీబీఐ పేర్కొంది. మద్యం వ్యాపారులకు అనుకూలంగా మద్యం పాలసీ తయారీ? అందుకు సౌత్ గ్రూప్ నుంచి పెద్ద ఎత్తున విరాళాలు అందాయి. రూ. 100 కోట్ల ముడుపులు సేకరించి విజయ్ నాయర్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరడంలో కవిత సూత్రధారి అని సీబీఐ చెబుతోంది. కవిత కోసం బుచ్చిబాబు, అభిషేక్ బోయిన్ పల్లి, అరుణ్ పి÷–లళై, అశోక్ కౌశిక్ పనిచేశారని సీబీఐ చెబుతోంది. మద్యం వ్యాపారంలో భాగస్వామ్యం కోసం కవితకు మాగుంట రాఘవ, వెనక శరత్‌రెడ్డి డబ్బులు సమకూర్చినట్లు సమాచారం. మద్యం వ్యాపారం పేరుతో వసూలు చేసిన సొమ్మును హవాలా ద్వారా గోవా ఎన్నికల్లో ఖర్చు చేసినట్లు సీబీఐ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇక లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కవితను దర్యాప్తు సంస్థ ఏప్రిల్ 11న అరెస్టు చేసింది. మూడు రోజుల సీబీఐ కస్టడీ అనంతరం ఏప్రిల్ 15 నుంచి జుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తీహార్ జైలులో ఉన్నారు.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. జూలై 1న ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.

# కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై తప్పుడు ప్రచారం

(మొదటి తరువాయి)

వచ్చాయో లెక్కలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి మోదీ కట్టుబడి ఉందన్నారు ఎంపీ రఘునందన్ రావు. బీజేపీ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గాడిద గుడ్డు వచ్చినోళ్లు కూడా ఢిల్లీలో దీక్ష చేస్తారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. హవాకులు చెవాకులు పేలొద్దన్నారు. బీజేపీ నాయకత్వమే దేశానికి,రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా..బీజేపీని ఆశీర్వదించాలని కోరారు

# రైతురుణమాఫీపై కొత్త తంటా

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించిన రైతులకు అండగా నిలబడాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా హరీష్ రావు స్పందిస్తూ.. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ పక్రియను

ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను, రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను ప్రభుత్వ పరిశీలనకు పంపుతున్నానని... పరిష్కరించాలని కోరుతున్నట్లు హరీష్‌రావు ట్వీట్ చేశారు. లక్ష రూపాయల రుణాలు మాఫీ అని ప్రకటించినప్పటికీ కొన్ని చోట్ల మాత్రం మొత్తం రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఓ రైతులు లక్ష రూపాయల రుణం ఉండగా కేవలం మూడు వేలు మాత్రమే మాఫీ అయినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్ల బ్యాంకులు వడ్డీలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో రైతులు ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉండిపోయే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానం మరోమారు బయటపడిందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పూర్తిగా విఫలమైందని, ప్రైవేటు బీమా కంపెనీలకు లబ్ది చేకూర్చడానికే దాన్ని వాడుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరామ్ రమేశ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదే పథకానికి రెడ్ కార్పెట్ పరిచి అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆక్షేపించారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల కష్టాలు పట్టించుకునే నాధుడే లేడు

-గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వము తక్షణం స్పందించి పరిష్కరించాలి
- సిపిఎం డిమాండ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు పెద్ద ఎత్తున పేర్కపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని కురెల్లా గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి విఘ్నేశ్వర్ కి మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వేముల భిక్షం పాల్గొని మాట్లాడుతూ గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగావలేనో అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో రోజురోజుకు మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కారం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. వాగు పై బ్రిడ్జి నిర్మాణం తక్షణం చేపట్టాలని మరియు స్మశాన వాటిక నీళ్ళ, కరెంటు లేక ప్రజలు ఇబ్బంది వాళ్ళ నిరుపయోగంగా ఉంది తక్షణమే వసతులు కల్పించాలని అన్నారు. ప్రభుత్వము ఎన్నికల ముందు ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని, అర్హత కలిగి రేషన్ కార్డు లేని పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, అన్ని రకాల పెన్షన్స్ కూడా తక్షణం ఇవ్వాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వము అన్ని గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరినీ సమీకరించి సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం తగిన నిధులు విడుదల చేయాలని కోరినారు. గ్రామాలలో రోజురోజుకు కోతుల, కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షకాలంతో దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని గ్రామాలలో తరచుగా గడ్డి మందు, దోమల నివారణ మందు పిచికారి చేయాలని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే మండల స్థాయిలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి తూమ్మలగూడెం యాదయ్య, బాషబోయిన రాములు, మద్రిపల్లి మల్లయ్య , మరుపాక సత్తయ్య, బండ బీరయ్య,గుండా రాజు, భాషాబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు వారంవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో శుక్రవారం రోజు గ్రామ ప్రత్యేక అధికారి ఐబీ డిఈ సునీల్ ప్రసాద్ ఆధ్వర్యంలో వారంవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా కాలనీలలో కలియ తిరుగుతూ దోమల నివారణ కార్యక్రమ0 నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలం కారణంగా దోమలు అధికంగా పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించాలని మరియు ఇంటి ముందు పనికిరాని వస్తువులను తీసివేయడం, నీటి గుంతలలో ఉండే నీటిని తొలగించడం చేయాలని లేనియెడల దోమలు నిలిచిఉన్న నీటిలో గుడ్లు పెట్టడం ద్వారా వాటి నుండి దోమలు ఏర్పడి డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉందని అన్నారు.వారు మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని,కాబట్టి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఎస్సీ కాలనీ, బిసి కాలనీ, రెడ్డి కాలనీ వాసులకు డ్రైడే ఫ్రైడే పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శిరీష , ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, పంచాయతీ తాజా ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్,అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, బట్టు బిక్షపతి, కోల మల్లయ్య,ఉపాధి హామీ కూలీలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కార్గిల్ విజయ దివాస్



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నందు శిక్ష సప్తాహ్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం నైపుణ్యాలు, డిజిటల్ కార్యక్రమాలతో పాటు కార్గిల్ అమరవీరులను స్మరిస్తూ కార్గిల్ విజయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు రాజు,ఒకేషనల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ డి .శ్రీకాంత్ మాట్లాడుతూవిద్యార్థులలో ప్రస్తుత ఆధునిక కాలంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను అదేవిధంగా వేగంగా మారుతున్న డిజిటలీకరణ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించడం సంతోషమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తరంగాలు / తొర్రూర్** రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి లబ్బిదారులకు అందచేసారు.పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 51 మంది బాధితులకు మంజురైన 11 లక్షల 81 వేల ఐదు వందల రూపాయలు (11,81,500) రూ. చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి లబ్బిదారులకు అందచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతు ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజల కోసం పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, రాపాక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు..

## పైపు పగిలిందని చెప్పిన పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

-గత ఐదు సంవత్సరాలుగా ఇదే నిర్వాకం
ఎం పీ డి ఓ, కి చెప్పిన ఫలితం లేదు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో పాండవ చెలక కాలనీ లో పైపు పగిలిందని చెప్పిన నిర్లక్ష్య వైఖరిగా వ్యవరిస్తున్న చెన్నారం సెక్రెటరీ పట్టించుకోని పరిస్థితి లేకుండా పోయింది.గత ఐదు సంవత్సరాల కాలం నుండి కాలనిలో వర్షొచ్చిన భారీగా నీళ్లు నిలిచిన ఎన్నో సార్లు తనకు కంప్లైంట్ చేసిన లెక్కలేనితనంగా కార్యదర్శి వ్యవహరిస్తున్నాడు.అదే కాకుండా పైపు పగిలి ఆరు నెలలు కావస్తున్న నీళ్లు లీకేజ్ అవుతున్న విషయం ఎంపీడీవో కి ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం,దోమల నివారణ ఏది, మండల అధికారి రెండు రోజుల కోకసారి ఫాగింగ్ చేస్తున్నామని చెబుతారు, అలాంటిది ఏమి జరగడం లేదు, గ్రామాలలో విపరీతమైన దోమలు, దోమల వల్ల డేంగ్యు జ్వరాలతో ప్రజలు ఇబ్బంది గురవుతున్నారు. అధికారుల మాటలు మాటల వరకే పరిమితమవుతున్నాయి.గ్రామపంచాయితీలో డబ్బులు లేవని ఒకపక్క సెక్రటరీలు చెబుతున్నారు.గతంలో పైపులు ఏపిస్తున్నామని ముందే తీర్మానం చేసి ఆ పైపులు ఎక్కడెసారో కూడా తెలవని పరిస్థితి ఉంది. అదే కాకుండా రోడ్లలో కాలని రోడ్డుపై నిర్లక్ష్యం గ్రామపంచాయతీ నిధులు పెట్టి ఒకే రోడ్డు ఐదు రోడ్లు ఒకే కొలతల ప్రకారం ఉన్నట్టు డబ్బులు డ్రా చేశారు. ఇదేమిటి అడుగుతే అన్ని ఒకే తీరు ఉన్నాయి అని సమాధానం చెబుతున్నాడు.

## రైతులతో కలసి నాట్లు వేసిన ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతులతో కలసి వరి నాట్లు నాటిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ రైతు పొలంలో ట్రాక్టర్ తో దమ్ము చేశారు.. అనంతరం రైతులతో కలిసి మాట్లాడుతూ అందరికీ లక్ష రూపాయల రుణ మాఫీ అయ్యిందా అని అడిగి తెలుసుకున్నారు.. ఎమ్మెల్యే ఇలా మాతో కలసి నాట్లు వేయడం చాలా సంతోషంగా ఉంది . కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది మాకు అందరికీ రుణ మాఫీ జరిగింది అని రైతులు హర్షం వ్యక్తం చేశారు.. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.

## ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలి

-చరవాణి లో అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:** మండలంలోని తమ్మడపల్లి జి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఉపాధ్యాయులను భర్తీ చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలుసుకుని వినతి పత్రాన్ని అందజేశారు.వినతి పత్రంలో ప్రస్తుతం పాఠశాలలో 100మంది విద్యార్థులు చందువుతుండగా పీజీ హెచ్ఎం ప్రమోషన్ ద్వారా కోరుకొని రాలేదని, అలాగే పి .ఈ .టి పోస్ట్ ను పి .డి అప్ గ్రేడ్ చేసి భర్తీ చేయలేదని, అలాగే ఎస్ .ఏ మ్యాథ్స్ టీచర్ ను యఫ్ .ఏ .సి హెచ్ఎం గా పని చేయడం వలన విద్యార్థులకు మ్యాథ్స్ బోధనకు సమయం సరిపడడం లేదని, కావున మ్యాథ్స్ టీచర్ ను నియమించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన కడియం శ్రీహరి వెంటనే ఉపాధ్యాయులను భర్తీ చేయడం కోసం అడిషనల్ కలెక్టర్ కి వివరించి వెంటనే సమస్య పరిష్కారం చేయాలని కోరడం జరిగింది.సమస్య పరిష్కారం కోసం వెంటనే స్పందించిన కడియం శ్రీహరి విద్యార్థుల తల్లిదండ్రులు దన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గుండేబోయిన సతీష్,చిలువేరు నగేష్,కొంతం యాదగిరి,పులిగిల్ల నాగరాజు,గాదె ఉపేందర్,నాయిని రామస్వామి,శాగ రాజు,వేల్పుల రాములు,ఎండి మహీమూద్ తదితరులు ఉన్నారు.

# డిల్లీలో జరిగే మాదిగల మహా ధర్నాకి తెలుగు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు హాజరుకావాలి

**-ఏంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఆగస్టు 9న ఢిల్లీలో జంతర్ మంతర్ లో జరిగే మాదిగల మహా ధర్నాకి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి ఎంపీ, ఎమ్మెల్యేలు మరియు రాజ్యసభ సభ్యులు హాజరు కావాలని ఏంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ డిమాండ్. ఎస్సీ వర్గీకరణ పట్ల అన్ని పార్టీలు మద్దతు తెలుపుతున్నారు కానీ పరిష్కారం కావడం లేదు లుకూర్ కమిషన్, ఉషామేరా కమిషన్, రామ్ చందర్రావు కమిషన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడే ఎస్సీలను ఎబిసిడీ లుగా విభజించాలని వారు ఇచ్చిన నివేదికలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ చేయాలని నివేదికలో తెలపడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ మళ్లీ కమిటీల, కమిషన్ల పేరుతోటి కాలయాపన చేస్తున్నారు. మాదిగల ఓట్ల మీద ఉన్న ప్రేమ ఎస్సీ వర్గీకరణ మీద లేదు. ఆగస్టు 9 నాడు ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో పెట్టాలని ఒత్తిడి చేస్తూ మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ ఆగస్టు 9న జరిగే మాదిగ మహాధర్నాను ప్రతి నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యేలను పార్లమెంట్ స్థాయి ఎంపీలను రాజ్యసభ సభ్యులను ధర్నాకు ఆహ్వానిస్తూ ఆగస్టు 1న ఏంఆర్పీఎస్ శ్రేణులు వివిధ నియోజకవర్గాలలో ఉన్న ఎమ్మెల్యేలను ఎంపీలను రాజ్యసభ సభ్యులను ఆహ్వానించవలసిందిగా ఏంఆర్పీఎస్ నాయకులను కోరుతున్నాననీ అన్నారు.

## బాధిత కుటుంబానికి ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం



**తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి:** పెద్దవంగర మండలం గండ్లకుంట గ్రామానికి చెందిన మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య తండ్రి చంద్రయ్య దశదిన కర్మ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వారి వెంట బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి, శ్రీను, వేణు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీకి వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు హన్మంతు కె జెండగేని కలిసి మండల ప్రజలకు ప్రధానంగా ఆరోగ్య సేవలు అందించే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మరియు మౌలిక వసతులు కల్పించాలి అని కోరుతూ వినతి పత్రం అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయ దివస్ కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు జోహార్లు అర్పించిన తెలంగాణ టీడిపి




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో సామాజిక బాధ్యతతో శుక్రవారం రోజు తెలంగాణ టిడిపి పార్టీతో కలసి విజయ దివస్ కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు జోహార్ అర్పించాము. ప్రాథమిక హాస్పిటల్ నందు రోగులకు అరటి పండ్లు పంచడం జరిగినది. వారిని స్మరిస్తూ గుర్తించి జైహింద్ అనే నినాదాలు చేశారు. సామాజిక కార్యకర్త రాజేందర్ సింగ్ మరియు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కార్యకర్త సజ్జ శేషగిరిరావు, వల్లాల నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ



**తరంగాలు/సంగెం:** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ఇటీవల మరణించగా వారి స్వగ్రామం సంగెం గుంటూరుపల్లి గ్రామంలో వారి దశదిన కర్మ కార్యక్రమానికి పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అదేవిధంగా గురువారం మృతి చెందిన తీగరాజుపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి ఇటికాల బాబురావు కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యాకర్తలు తదితరులు ఉన్నారు.

## రైతు బీమాపై అవగాహన ఏఈఓ సిహెచ్ మనీషా



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజు రైతు బీమా చేసుకోవాలని ఆత్మకూరు(ఎం)క్లస్టర్ ఏఈఓ సిహెచ్ మనీషా గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఎన్ రవిందర్ రెడ్డి,బొంత మహేశ్,కావటి లింగస్వామి, మేడోజు శ్రీనివాస్, వేముల రాములమ్మ, దేవరాజు రాజశేఖర్, కందడి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## కార్గిల్ దివాస్ సందర్భంగా కాగడాల ర్యాలీ





**తరంగాలు/తొర్రూర్** కార్గిల్ లో భరతమాత సేవలో అసువులు బాసిన అమర జవాన్లకు జోహార్లు అర్పిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 1999 దాయాది పాకిస్థాన్ దొంగ చాటుగా భారత సరిహద్దు దాటి లోపలికి వచ్చి భారత భూభాగాన్ని ఆక్రమించాలనే కుట్రకు పాల్పడడంతో భారత సైన్యం ఆ కుట్రలను తిప్పి కొట్టి వీరోచితంగా పోరాడి పాకిస్థాన్ ను చిత్తు చిత్తుగా ఓడించి తరిమి తరిమి కొట్టి నేటికీ 25సం""లు పూర్తయింది అని ఈసందర్భంగా వీర జవాన్లకు నివాళులు అర్పించాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా కాగడాల ర్యాలీ చేపట్టింది అని తెలిపారు.మనం ఈరోజు కంటినిండా నిద్ర , ఎలాంటి భయం లేకుండా జీవిస్తున్నా మంటే ధేశ సరిహద్దు లో సైనికుల త్యాగం, వీరోచిత పోరాటమేనని తెలిపారు.ప్రతీ ఒక్కరూ అమర వీర సైనికులకు శ్రద్ధాంజలి ఘటించాలని పిలుపునిచ్చారు.యువత కార్గిల్ అమర వీరుల స్ఫూర్తితో సైన్యం లో చేరి భరతమాత సేవలో పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ,బీజేవైఎం,ఏబీవీపి నాయకులు పల్లె కుమార్,రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, బొచ్చు సురేష్,గడల శేఖర్, మంగళపల్లి యాకయ్య, ఆర్.రాజ్ కుమార్,గట్టు రాంబాబు,గట్ల భరత్,జలగం రవి,గంగధారి సిద్దు, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్,నూకల నవీన్,ఛలపతి రాజ్,విజయ్ కుమార్,సంతోష్,శివసాయి, శ్రీనాథ్, శివ, భాస్కరా చారి, ముకేష్, పెండ్యాల గణేష్,సుమన్, శ్రీనివాస్ చారి, జగదీష్, రాంమూర్తి,తేజస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన విధానం చూస్తుంటే ఈ బడ్జెట్ అంకెల గారిడీ గానే ఉంది తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు . ఏ ఒక్క రంగానికి ఉపయోగ పడని బడ్జెట్ పెడితే ఎంత పెట్టుకుంటే ఎంత అని అన్నారు . ఆరు గ్యారెంటీల అమలుకు నిధుల కేటాయింపు లేదు. బడ్జెట్ ఎక్కడి నుంచి వస్తది దానికి సంబంధించిన లెక్క పత్రం లేదు. రైతు బంధు కొనసాగిస్తారా బంద్ చేస్తారా తెలియదు , రైతు భరోసా , రైతు బోనస్ , గ్యాస్ సబ్సిడీలు , కొత్త రేషన్ కార్డులు , మహాలక్ష్మి , ప్రభుత్వ ఉద్యోగాలు వీటిమీద కూడా ఖచ్చితమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు . కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా రానిదే రాష్ట్ర పాలన నడుస్తుందా అని కేంద్రం నిధులు వాడుకుంటు కేంద్ర ప్రభుత్వాన్ని బాదానం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు . అడ్డగోలుగా ఉచితాలు ప్రకటించి సామాన్యుడు నెత్తిలో మోయలేని బరువు పెడుతున్న ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు .

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**-అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్ళతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యానభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కేజీబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు వచ్చేవరకు భూ పోరాటాలు ఉధృతం చేస్తాం
# ఏషాల అశోక్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఒకరోజు ఉపవాస దీక్ష





**-గోద శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో 2000 మంది అర్హుల జాబితా అందరికీ మండల పరిధిలోగల హనుమాపురం సర్వేనెంబర్ 28 లో 76 ఎకరాలు బొమ్మాయిపల్లి సర్వేనెంబర్ 118 లో లేఅవుట్ చేసి స్థలాలు ఇవ్వాలి బస్వాపురంలో పట్టాలు పొందిన వారికి స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం రోజు ఏశాల అశోక్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలు తీసుకురావడానికి ఒక రోజు ఉపవాస దీక్షను ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నివేషణ స్థలాలు ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఇండ్ల నిర్మాణానికి అర్హులందరికీ ఇచ్చే విధంగా ప్రభుత్వ నిర్ణయాన్ని అమలుపరచాలని ముఖ్యమంత్రికి శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి ఇట్టి సమస్య తీసుకురావడం జరిగింది. కలెక్టర్ కి పలుసార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ అర్హులైన వారి వ్యక్తిగత దరఖాస్తులు సమర్పించామన్నారు. ఏషాల అశోక్ నిర్వహిస్తున్న ఉపవాస దీక్ష శిబిరాన్ని భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి సందర్శించి సమస్యలు అన్నింటిని విని పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భువనగిరి హుస్నాబాద్ భూమి ప్రభుత్వానికి తెలియపరచి నిర్ణయిస్తామన్నారు.
ఈ ఉపవాస శిబిరంలో 300 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ చెక్క వెంకటేష్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం ఉడుత రాఘవులు చింతల పెంటయ్య చిక్కా బిక్షపతి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య నాయకులు బద్దం వెంకటరెడ్డి నాగపురి యాదగిరి చొప్పరి సత్తయ్య ఎస్.కె అమీర్ చిక్క నరసయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీపీని కలిసిన మామునూర్ 4వ బెటాలియన్ కమాండెంట్



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
ఇటీవల మామునూర్ నాలుగోవ బెటాలియన్ నూతన కమాండెంట్ గా బాధ్యతలు చేపట్టిన బి. రాంప్రకాష్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ తో వరంగల్ పరిధిలోని పలు విషయాలను ఆయన చర్చించారు. మామునూర్ బెటాలియన్ పరిధిలోని ట్రైనింగ్ ఉద్యోగుల విషయాల గురించి సీపీ ఆరా తీశారు.

# ట్రైకా చైర్మన్ బెల్లయ్య నాయక్ ని శాల్వతో సత్కరించిన డిసిసి ఎస్టీ సేల్ చైర్మన్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్ర ట్రైకా చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ కి వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఎస్టీసెల్ చైర్మన్ రాంజీ నాయక్ చౌహాన్ , పుట్టగూడెం తండా కాంగ్రెస్ పార్టీ గ్రామా శాఖ అధ్యక్షుడు భూక్యా నరసింహ నాయక్. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**తరంగాలు /సంగెం**
ఇటీవల మృతి చెందిన సంగెం గ్రామానికి చెందిన మెట్టిపల్లి భాస్కర్ ( డ్రైవర్) అకాస్మికంగా మరణించడం ఆ కుటుంబానికి 35 సంవత్సరాల సుదీర్ఘ డ్రైవర్ సేవలందించి తాను కష్టపడితేనే ఆ కుటుంబం పూట గడిచేది, ఆ కుటుంబం పెద్ద కోల్పోవడం వలన దిక్కులేని అనాధగా మారింది. వారి యొక్క తల్లి క్యాన్సర్ తో బాధపడుతూ హాస్పటల్లో అనేక ఖర్చులు పాలయ్యారు ఆ కుటుంబానికి గ్రామస్తులు అండగా ఉన్నామంటూ సంగెం వాట్సఅప్ గ్రూప్ ఇతర వాట్సాప్ గ్రూప్ ల ద్వారా ఆ కుటుంబానికి అండగా ఉండి సహాయం చేయాలని పులి రాజశేఖర్ విన్నవించుకోక దాతల సహకారంతో ఆ కుటుంబానికి విరాళాలు సేకరించారు... ప్రతి ఒక్క దాత నేనున్నానంటూ ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా పులి రాజశేఖర్ కు ఫోన్ పే, గూగుల్ పే, నగదు రూపంలో వారికి ఆర్థిక సహాయం చేసినారు. దాతలు ఆర్థిక సాయం ద్వారా వచ్చిన డబ్బులు, మొత్తం రూపాలు 71730 అందులోనుండి మృతుడి తల్లి మెట్టిపల్లి శాంతమ్మ అనారోగ్యం స్థితి బాగా లేదు కావున వారిపై5,0000/రూపాయలు యూనియన్ బ్యాంకు లో డిపాజిట్ చేయడం జరిగింది. మిగతా డబ్బులు 21,730 రూపాలు మరియు, ఫిక్స్ డిపాజిట్ బ్యాంకు బుక్కు, నగదు రూపాలు,1 క్వింటా బియ్యం మెట్టిపల్లి భాస్కర్ ఇంటి వద్దకు వెళ్లి మృతుడి తల్లి,కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఆ కుటుంబానికి ఆర్థిక సాయం డబ్బులు సేకరించిన పులి రాజశేఖర్ ను మండల కేంద్రంలో ఉన్న పలువురు అభినందించారు... ఈ కార్యక్రమంలో కందకట్ల నరహరి, మెట్టిపల్లి రమేష్, కోడూరి సదయ్య, ఆగపాటి రాజు,మేట్టిపల్లి ఏలియా, మునుకుంట్ల మోహన్, మెట్టిపల్లి ప్రవీణ్, గుండేటి వాసు, తదిరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలు సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు







**తరంగాలు న్యూస్ -చిన్న గూడూరు**
మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో నూతన చట్టలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్న గూడూరు ఎస్ఐ ఝాన్సీ మరియు షీ టీం ఎస్సై సునంద, జిల్లా కళాజాత బృందంతో కలిసి అవగాహన కల్పించడం జరిగింది .నూతన చట్టాలు,షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అపరచిత లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని .ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి T-SAFE APP ( Travel Safe) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది.షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 180మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కళాజాత బృందం సభ్యులు రాజు మరియు సతీష్ ,జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం రవికుమార్ మరియు వారి అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య, తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను ఎప్పటికీ స్మరించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు 1877 లో సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని తెలిపారు. కుటుంబాలకు దూరంగా,మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు,జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని అన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు సుబేదార్ మేజర్ మహబూబ్ సుభాని,జనరల్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి,వైస్ ప్రెసిడెంట్ ఏ.సురేష్ బాబు,వింగ్ కమాండర్ సురేంద్ర,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం లో గాయపడిన కుటుంబానికి అండగా ఉంటా



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి సూచన మేరకు ప్రమాదంలో గాయపడిన తుమ్మ నరసింహమ్మ కుటుంబాన్ని మానవత్వంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చెయ్యాలని చెప్పగానే ఐదు లక్షల రూపాయల చెక్కులను కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి చేతుల మీదుగా అందించిన నదీమ్

# కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వల్ల హాస్టల్ చిన్నారులకు ఆకలి కేకలు

**-డాక్టర్ మట్టా దయానంద్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

సత్తుపల్లి పట్టణం పోస్ట్ ఆఫీస్ రోడ్ తెలంగాణ ముస్లిం రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తనిఖీలు నిర్వహించారు.ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల లో చిన్నారులను కలుసుకొని విద్యా, ఆరోగ్యం రోజు వారి హాస్టల్ భోజన విధానం గురించి తెలుసుకొని అనంతరం స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీంచారు.చిన్నారులు కోసం రెడీ గా ఉంచిన భోజనం పరిశీంచగా నాణ్యత లేని ఆహార వంటకాలు స్వయంగా చూసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వెంటనే హాస్టల్ కాంట్రాక్టర్, వార్డెన్ పై మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్ర0లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్లు ఖర్చు పెడుతుంటే కాంట్రాక్టర్ లు హాస్టల్ పిల్లలను ఆకలి కేకలుతూ బాధపెడుతున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తే సహించేది లేదన్నారు. మరొకసారి ఇలాగ జరిగితే కఠిన చర్యలు తప్పమన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ0 లోని అన్ని ప్రభుత్వ హాస్టల్ భోజనం వసతి గురించి సంబంధిత నివేదిక ను ఆధారాలు తో అందిస్తామనీ తెలిపారు.విద్యార్థినీ,విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల లో రాజి లేని ఆహారం, విద్యా, ఆరోగ్యం అందించే విషయం లో ఇంకా అన్ని రకాలుగా కృషి చేస్తామని డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ సభ్యత నమోదును జయప్రదం చేయండి

**-ప్రైవేట్ టీచర్స్ పోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రైవేట్ స్కూల్స్ లో పనిచేసే ప్రైవేట్ టీచర్స్ అందరూ ప్రైవేటు టీచర్స్ సంఘంలో సభ్యులుగా చేరి ,ప్రైవేట్ టీచర్ సంక్షేమానికి తోడ్పడాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొర కొప్పు రామారావు అన్నారు. ఖమ్మం పట్టణ విజ్ఞాన్ స్కూల్ లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ,సభ్యత్వం అనేది టీచర్స్ లో క్రమశిక్షణ ను పెంచుతుందని సభ్యత్వం కలిగిన ప్రతి ప్రైవేట్ టీచర్స్ కు, వారి కుటుంబ సభ్యులకు ఖమ్మం పట్టణములో ఆరు ప్రైవేటు వైద్యశాలలో ట్రీట్మెంట్ లో 50% ఫీజు రాయితీ ఉన్నదని ప్రైవేట్ టీచర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. టీచర్స్ సంక్షేమానికి టిపిటిఎఫ్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రైవేట్ టీచర్లకు ఆయా స్కూల్ యాజమాన్యాలు పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం తో పాటు ఇంక్రిమెంట్లు, గ్రాడ్యూటీ, ఇతర బెనిఫిట్స్ కూడా ఇవ్వాలని యాజమాన్యాలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రైవేట్ స్కూల్స్ నడపకూడదని,సెలవు దినాల్లో ప్రైవేట్ టీచర్స్ కు సెలవు ఇవ్వాలని యాజమాన్యాలను డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ టీచర్లకు ఐదు లక్షల జీవిత బీమాను కల్పించడంతో పాటు ,హెల్త్ కార్డులు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రైవేట్ టీచర్స్ కూడా సెలవు మంజూరు చేయాలని ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ప్రైవేట్ టీచర్స్ కు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు సరిత ,రమేష్, సురేషు, రమణ, సుజాత చౌహాన్, ఝూన్సీ ,రాజేష్ తదితర మహిళా ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

# నిమ్మగడ్డ సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించిన

**-టెస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు**



తరంగాలు ప్రతినిధి/వరంగల్:

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి స్వగ్రామం గుంటూరుపల్లిలో దశ దిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వీరి వెంట మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,పాక్స్ చైర్మన్ మనోజ్ గౌడ్,మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ల బారిన పడి పోగొట్టుకున్న 3.4 లక్షలు గంట వ్యవధిలో ఫ్రీజ్

**-నగదు సైబర్ నేరగాళ్ల ఖాతాలకు వెళ్లకుండా నిలిపివేత**

**-సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన వేంటనే 1930/ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే బాధితులకు మేలు**

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన గంటలో ఫిర్యాదు చేయడం వల్ల బాధితులకు మరింత వేగంగా మేలు జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఇటీవల కాలంలో రోజుకో రకం సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయని, సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాట పట్టి మాయమాటలతో అమాయకులను నమ్మించి అందిన కాడికి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆన్లైన్లో అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవటం కన్నా.. అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పెర్కొన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఓ యువతి కి చెందిన ఇంస్టాగ్రామ్, వాట్సప్, టెలిగ్రామ్ అప్లికేషన్స్ లో వచ్చిన లింక్ ను క్లీక్ చేయడంతో రోజు వారిగా మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఆదాయం వస్తుందని వచ్చిన మెసేజ్ నమ్మి విడతల వారిగా రూ. 3,43,000/- రూపాయలు పోగొట్టుకున్నారని, అయినప్పటికీ వేంటానే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతాలకు వెళ్లకుండా ఫ్రిజ్ చేయడం జరిగిందన్నారు.అనాధికార ఇన్వెస్ట్మెంట్ పోర్టల్, గిఫ్టులు, కేవైసీ అప్డేట్, క్యాష్ బ్యాక్ ఆఫర్లు,స్కీములు,లోన్లు, జాబ్,వీసా, లాటరీల పేరుతో సైబర్ నేరస్తుల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే మరో ఆలోచన లేకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్?కు ఫోన్ చేసి వివరాలు చెప్పిన లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ / పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తెలియని నంబర్ల నుంచి మెసేజ్లు,కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, కొందరు కేటుగాళ్లు విదేశీ కోడ్ నంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి కాల్స్ పట్ల అలర్ట్గా ఉండాలని తెలిపారు. మెసేజ్లు, స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని సూచించారు.

# నాయిని విశాల్ రెడ్డి జయంతి సందర్భంగా గొడుగుల పంపిణీ



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనయుడు నాయిని విశాల్ రెడ్డి జయంతి సందర్భంగా జిడబ్ల్యూఎంసి కార్మికులకు గొడుగుల పంపిణీ నాయిని విశాల్ రెడ్డి జయంతి సందర్భంగా సోషల్ వర్కర్స్ కత్తుల అభిలాష్, కత్తుల కార్తీక్ అధ్వర్యంలో సుబేదారి లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రోజున సామాజిక వేత్త ఇ.వి. శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ డిఇ ఎస్ సంతోష్ చేతులమీదుగా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కార్మికులకు గొడుగుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ...ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల తడవకుండా ఉండడానికి జి డబ్ల్యూఎంసి కార్మికులకు గొడుగుల పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఇలాంటి మంచి ఆలోచనలతో ఈ సమాజానికి ఏదైనా తమ వంతు కృషి చేయాలనే ఆలోచన రావడం ఎంతో అభినందనమైన విషయమని కత్తుల అభిలాష్,కత్తుల కార్తీక్ లను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎఇ లు శ్రీకాంత్,మేనక,వర్క్ ఇన్స్పెక్టర్స్ రవి,ఓంప్రకాష్,జవాన్ అనిల్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అలెర్ట్



తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం :-



శుక్రవారం రోజు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో మావోయిస్టు వారోత్సవాల నేపథ్యం లో పాత మావోయిస్టు సానుభూతిపరులకు కౌన్సిలింగ్ నిర్వహించారు,ఎవరు కూడా మావోయిస్టులకు సహకరించవద్దని తెలియజేశారు.అదే విధంగా ఎస్సై తిరుపతి రావు ఆధ్వర్యంలో మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఆలుబాక గ్రామపంచాయతీ పరిధిలోని ముత్తారం, బోధాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామాలలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారుఅపరిచిత అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామ పరిసరాల్లో కనిపిస్తే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు అదేవిధంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు ప్రమాద స్థాయిలో ప్రవహించే అవకాశం ఉన్నందున ఎవరు చేపల వేటకు వెళ్ళద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి రావు తో పాటు గా సివిల్, ఆలుబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:



వెంకటాద్రిపాలెం లోని దిలావార్ పూర్ వద్ద శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఏపీ 24 డబ్ల్యూ 9137 అను నెంబర్ గల ఆటోలో అక్రమంగా తరలిస్తున్న సుమారు ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.దంజ్యా తండ గ్రామానికి చెందిన ధనావత్ నాగు తండ్రి సైదా తాను ఏడు కోట్ల తండా వైపు గల వివిధ గ్రామాలలో తెల్ల రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ దరకు అమ్ముకొనుటకు వీడియో బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడు. అయితే పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో ఆటోను చెక్ చేయగా పిడిఎఫ్ బియ్యం ఉన్నట్లు గుర్తించి, ఆటోతోపాటు పిడిఎఫ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# చినుకు పడితే చిత్తడే

**-ఈ దారిలో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాలి**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హనుమకొండ బస్టాండ్ రోడ్డు లో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాలి నిత్యం వందలాది వాహనాలతో ఎంతోమంది తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఆర్టీసీ బస్సులలో,కార్లలో,ద్విచక్ర వాహనాలపై,నడక దారిన ముఖ్యంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వెళ్లే ఈ ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడే ఈ మధ్య కాలంలో స్పందించిన అధికారులు మరమత్తులు చేసినా నాసిరకం పనులతో రెండు మూడు రోజులకే మళ్లీ గుంతల మయంగా మారి ప్రయాణికులకు శాపంగా మారింది ప్రయాణికులు ప్రాణాన్ని అరిచేతుల పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి తాత్కాలికంగా కాకుండా పూర్తిస్థాయిలో రోడ్డు పనులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిత్యం ఆ దారి వెంట వెళ్లే ప్రయాణికులు కోరుతున్నారు.

# చౌదర్పల్లి లో విజయ్ డైరీ అధ్యక్షుల ఎన్నిక

వెల్దండ తరంగాలు



చౌదర్పల్లి విజయ డైరీ అధ్యక్షుడిగా లోడిగే శ్రీశైలం యాదవ్ మరియు ఉపాధ్యక్షుడిగా కళ్ళు విజేందర్రెడ్డి ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు వెంకటయ్య, పర్వతాలు, తిరుపతయ్య, బలరాం, సాయిలు, మహేష్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

## -USFIరాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించకపోవడం నిరసిస్తూ శుక్రవారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేసి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే విద్యారంగం పట్ల ఈ ప్రభుత్వం చేయడం సిగ్గుచేటు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం 7.3% నిధుల కేటాయించడం బాధాకరమన్నారు.కేటాయించిన ఈ బడ్జెట్ తో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత బడ్జెట్లో ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూలు నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ కేటాయించిన బడ్జెట్ తో దాన్ని ఎలా కొనసాగిస్తారని మండిపడ్డారు ఇప్పటికే విద్యా రంగంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఉన్నాయని బడ్జెట్ కేటాయించకుండా పెండింగ్ పెట్టడం వల్ల విద్యార్థులు తీర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు.ఒకపక్క ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇస్తామని మాట్లాడిన ప్రభుత్వం విద్యార్థులకు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు ఎలా కొనసాగిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో విద్యారంగంపై సమగ్ర విచారణ జరిపి బడ్జెట్ లు పెంచాలని డిమాండ్ చేశారు కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని చెప్పినప్పటికీ దాన్ని పాలకులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ,హెల్త్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల రూపాయల కేటాయించాలని అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మన ఊరు మనబడి కి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్యకర్తలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్ నగరనాయకులు రాజేష్ శ్రీకాంత్ హరీష్ సంపత్ శ్రీనాథ్ విజయ్ హరీష్ లక్ష్మణ్ లలిత అనూష స్వాతి లతోపాటు 100 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు గా చిట్టెం సాయి





తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం :-

శనివారం రోజున మండల కేంద్రము లోని ఆర్& బి గెస్ట్ హౌస్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పార్టీ నిర్వహించవలసిన పాత్ర ను నాయకులు వివరించారు అందుబాటులో ఉన్న అందరి నాయకుల అభిప్రాయాలను సేకరించి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా చిట్టెం సాయి ని ఏకగ్రీవంగా ప్రతిపాదించారు.ఈ ప్రతిపాదన ను మండల నాయకులు ఆమోదించారు. మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గా గార్లపాటి క్రాంతి కుమార్ ను ఏకగ్రీవంగా ప్రతిపాదించి ప్రకటించారు.యూత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారి కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు వీరు మాట్లాడుతూ మా పై ఎంతో నమ్మకంతో మిమ్మల్ని ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు

# గంజాయి రహిత జిల్లా గా మార్చాలి

## -ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిస్తూ భాధ్యతగా వ్యవహారించాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లాలో ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేసి,నిషేధిత గంజాయిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,అట్టి ప్రదేశాలలో నిషేధిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. నిషేధిత గంజాయి రవాణా, విక్రయం, వినియోగాలకు సంబంధించి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేసారు.జిల్లాలో గంజాయిని నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.

**సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు:**

8712682133

8712682135

# కార్గిల్ దివాస్ సందర్భంగా కాగడాల ర్యాలీ





తరంగాలు/తొర్రూర్

కార్గిల్ లో భరతమాత సేవలో అసువులు బాసిన అమర జవాన్లకు జోహార్లు అర్పిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 దాయాది పాకిస్థాన్ దొంగ చాటుగా భారత సరిహద్దు దాటి లోపలికి వచ్చి భారత భూభాగాన్ని ఆక్రమించాలనే కుట్రకు పాల్పడడంతో భారత సైన్యం ఆ కుట్రలను తిప్పి కొట్టి వీరోచితంగా పోరాడి పాకిస్థాన్ ను చిత్తు చిత్తుగా ఓడించి తరిమి తరిమి కొట్టి నేటికీ 25సం""లు పూర్తయింది అని ఈసందర్భంగా వీర జవాన్లకు నివాళులు అర్పించాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా కాగడాల ర్యాలీ చేపట్టింది అని తెలిపారు.మనం ఈరోజు కంటినిండా నిద్ర , ఎలాంటి భయం లేకుండా జీవిస్తున్నా మంటే ధేశ సరిహద్దు లో సైనికుల త్యాగం, వీరోచిత పోరాటమేనని తెలిపారు.ప్రతీ ఒక్కరూ అమర వీర సైనికులకు శ్రద్దాంజలి ఘటించాలని పిలుపునిచ్చారు.యువత కార్గిల్ అమర వీరుల స్ఫూర్తితో సైన్యం లో చేరి భరతమాత సేవలో పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ,బీజేవైఎం,ఏబీవీపి నాయకులు పల్లె కుమార్,రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, బొచ్చు సురేష్,గడల శేఖర్, మంగళపల్లి యాకయ్య, ఆర్.రాజ్ కుమార్,గట్టు రాంబాబు,గట్ల భరత్,జలగం రవి,గంగధారి సిద్దు, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్,నూకల నవీన్,ఛలపతి రాజ్,విజయ్ కుమార్,సంతోష్,శివసాయి, శ్రీనాథ్, శివ, భాస్కరా చారి, ముకేష్, పెండ్యాల గణేష్,సుమన్, శ్రీనివాస్ చారి, జగదీష్, రాంమూర్తి,తేజస్, తదితరులు పాల్గొన్నారు.

# స్పిక్ ఫర్టిలేజర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్






తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:

సేంద్రియ ఎరువుల ఉత్పత్తులపై హంటర్ రోడ్డులోని డి ఎల్ కె బ్యాంక్వెట్ హాల్ లో స్పీక్ ఫర్టిలేజర్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మార్నెనీ రవీందర్ రావు మాట్లాడుతూ..**

పంటల దిగుబడి పెంచడానికి, అధిక మోతాదులో కృత్రిమ వనరులైన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటం పరిపాటి అయ్యింది. పైర్లకు పోషకాలు అందించడంలో సమతుల్యత పాటించకపోవడం వల్ల నేల ఆరోగ్యం, ఉత్పాదకత తగ్గిపోవడం జరుగుతుంది. అంతే కాక రైతులు పురుగులను, తెగుళ్ళను, పోషక మూలకాల లోప లక్షణాలను గుర్తించడంలో సరైన అవగాహన లేక సస్యరక్షణ మందులను విచక్షణారహితంగా వాడటం వల్ల పండించిన పంటల్లో అధిక మోతాదులో రసాయన అవశేషాలు ఉండటం, పర్యావరణ కాలుష్యం వంటివి వాటిల్లడం జరుగుతోందనీ అన్నారు.అంతే కాకుండా ఆరోగ్యం, పర్యావరణ రక్షణపై పెరుగుతున్న శ్రద్ధ కారణంగా సేంద్రీయ ఎరువులకు ప్రాముఖ్యత పెరుగుతోంది. కావున సహజ వనరులైన సేంద్రీయ ఎరువులను ఉపయోగించి పర్యావరణాన్ని సంరక్షిస్తూ, నాణ్యమైన, అధిక దిగుబడులను రైతులు పొందాలని అన్నారు.సేంద్రియ ఎరువులపై ఇంత పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్న స్పీక్ ఫర్టిలైజర్ కంపేనీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పీక్ మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ, మార్ఫెడ్ డీఎం శ్యామ్,రీజినల్ మేనేజర్ సుబాన్, డెవలప్మెంట్ మేనేజర్ సురేష్, సహకర సంఘల సీఈఓలు,మార్ఫెడ్, ఒడిసెమ్మేస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా సురేఖ ను మర్యాదపూర్వకంగా కలిసిన రేణు దేశాయ్





తరంగాలు హైదారాబాద్/ హన్మకొండ ప్రతినిధి

ప్రముఖ నటి, భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ చీఫ్ అడ్వైజర్ రేణు దేశాయ్ శుక్రవారం జూబ్లిహిల్స్ లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరువురు పర్యావరణం, వన్యప్రాణుల సంక్షేమం, ఆధ్యాత్మిక రంగాల పై చర్చించారు. భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే ప్రప్రథమంగా నెలకొల్పనున్న గీత యూనివర్సిటీకి సంబంధించిన వివరాలను రేణు దేశాయ్ మంత్రి సురేఖ కి వివరించారు. ఈ సందర్భంగా తమ ఇంటికి అతిథిగా వచ్చిన రేణుదేశాయ్ ని మంత్రి సురేఖ నూతన వస్త్రాలు, పండ్లు, పసుపు కుంకుమలతో సత్కరించారు.మంత్రి సురేఖ కూతురు కొండా సుస్మిత పటేల్ ప్రత్యేకంగా తెప్పించిన గొలుసుని మంత్రి రేణు దేశాయ్ కి తన స్వహస్తాలతో అలంకరించారు. కొండా కుటుంబం తనను ఆదరించిన తీరు పట్ల రేణు దేశాయ్ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

స్వరాష్ట్రం స్వపరిపాలన,నీళ్లు నిధులు నియామకాల కొరకు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేళ్లలో గత ప్రభుత్వం ఎంతో నిర్వీర్యం చేసిన క్రీడా శాఖకు ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్రీడారంగానికి తొలిసారిగా అత్యధిక బడ్జెట్ కేటాయించినందుకు హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన క్రీడా సంఘాల కృతజ్ఞతా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై




ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ సంఘం చైర్మన్, తెలంగాణ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి.ఈ కార్యక్రమంలో తెలంగాణ అట్లాటిక్స్ అసోసియేషన్ చైర్మన్ వరద రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సారంగపాణి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి భైరబోయిన కైలాష్ యాదవ్, కోశాధికారి తోట శ్యాం ప్రసాద్, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి వీరన్న, జిల్లా నిర్మల్ అసోసియేషన్ కార్యదర్శి అలాగే వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితుల అభివృద్ధి

**-ఎస్సీ కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయించడం హర్షణీయం**

**-సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం**





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

దేశంలో దళితుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దళితుల అభివృద్ధికి పెద్దపీట వేశారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్, ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి ధ్యేయంగా 33 వేల 124 కోట్ల నిధులను కేటాయించడం హర్షనీయం అన్నారు. గత తొమ్మిదన్నర ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపణలు చేశారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఎస్సీలకు కార్పొరేషన్ నిధులు, ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించుటకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం వర్ధన్నపేట, ఐనవోలు మండలాల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య,యాకర సాంబయ్య, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, ,మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,పట్టణ అధ్యక్షులు చెరిపెల్లి బాబు, సీనియర్ నాయకులు కొండేటి బాలకృష్ణ,ఎర్ర శ్రీకాంత్,చీటూరి రాజు,యాకర యాదగిరి,హన్మకొండ సుధాకర్,నందిపాక భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అదిగో..జల కాళేశ్వరం అదిగో..

తరంగాలు న్యూస్ భూపాలపల్లి

ఇదిగిదిగో మేడిగడ్డ.. తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు ప్రధాన బ్యారేజీ. ఇక కాళేశ్వరం పనై పోయింది.. మేడిగడ్డ కుంగిపోయింది.. కొట్టుకుపోయింది.. ఖతం అయ్యింది.. బొందల గడ్డగా మారిందని కాంగ్రెస్, బీజేపీలు ప్రచారం చేసింది దీనిపైనే.. శుక్రవారం (26 జూలై 2024) 9.90 లక్షల క్యూసెక్కుల భారీ వరద పోటెత్తుతున్నా చెక్కు చెదరకుండా నిలబడి ఆ వరదను తనలో పొదవుకుని కిందికి దారి చూపుతోంది మేడిగడ్డ. ఎగువన వరదల్లేక గోదావరి ఎడారిని తలపిస్తుంటే.. మేడిగడ్డ చెంత ఉగ్రరూపంలో పరవళ్లు తొక్కుతోంది. ఈ పరవళ్లను బీళ్లకు మళ్లించే మహాయజ్ఞమే కాళేశ్వరం.!ఇంకో ఐదు రోజుల్లో ఆగస్టు నెల మొదలవుతుంది. ఇప్పటికే గోదావరిలో వరదలు వచ్చి శ్రీరాంసాగర్ నుంచి లోయర్ మానేరు డ్యాం వరకు సగం స్టోరేజీ అయిన నిల్వ చేరేది. ఎస్సారెస్పీకి ఇప్పుడిప్పుడే వరద పెరుగుతోంది. శ్రీరాంసాగర్ నుంచి ఎల్ఎండీ వరకు సహజ ప్రవాహాలతోనే నీళ్లు చేరుతాయని అనుకున్నా మిడ్ మానేరు నుంచి రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ కు కాళేశ్వరం నీళ్లు తీసుకునే వెసులబాటు ఉన్నది. మల్లన్నసాగర్ నీళ్లపైనే ఆశలు పెట్టుకొని మాజీ స్పీకర్, కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే నిజాంసాగర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేశారు. వర్షాకాలంలో మేడిగడ్డతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు తెరిచి ఉంచాలని ఎన్డీఎస్ఏ సూచన చేసింది. మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్ కుంగిపోతే.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చిన్నపాటి బుంగలే పడ్డాయి. వాటికి ఇప్పటికే గ్రౌంటింగ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆ రెండు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేసి పంపులు నడిపించాలనే డిమాండ్ రైతుల నుంచి వినిపిస్తుంది. ఆగస్టు 2వ తేదీలోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకుంటే తామే 50 వేల మంది రైతులతో కన్నెపల్లి పంపుహౌస్ ను ముట్టడించి కాళేశ్వరంలో పంపింగ్ స్టార్ట్ చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా రీ డిజైన్ చేయడాన్ని కొందరు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని కూడా ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారికి నిరుడు అక్టోబర్ 21న జరిగిన సంఘటన అనుకోని అవకాశాలను ఇచ్చింది. మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్ లో గల 20వ నంబర్ పియర్ కుంగితే దానికి రెండు వైపులా ఉన్న పిల్లర్లు కూడా దెబ్బతిన్నాయి. బ్యారేజీ పౌండేషన్ దిగువన ఇసుక కొట్టుకుపోవడంతోనే కుంగిందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. కుంగుబాటుకు అసలైన కారణాలను అన్వేషించే పనిలో అధికారులు, ఇంజనీర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో దానిని రాజకీయంగా ప్రతిపక్షాలు ఉపయోగించకున్నాయి. బీఆర్ఎస్ ఓటమిలో ఈ బ్యారేజీ కుంగుబాటుకూ కొంత పాత్ర ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిగడ్డ ఇక అక్కరకే రాదన్నట్టుగా ప్రచారం చేశారు. అసెంబ్లీ నుంచి సీఎం, కేబినెట్, ఎమ్మెల్యేలంతా మేడిగడ్డకు వెళ్లి కేసీఆర్ అవినీతికి సాక్ష్యమిదిగో అని చెప్పే ప్రయత్నం చేశారు. ఏం చేసినా మేడిగడ్డ అక్కరకు రాదు.. ఎన్డీఎస్ఏనే చెప్పిందని నమ్మించే ప్రయత్నం చేశారు. బ్యారేజీలో కుంగిన ప్రాంతంలో కొద్దిపాటి తాత్కాలిక రిపేర్లు చేపట్టారు. కుంగిన 20వ నంబర్ గేట్ పైకి ఎత్తడం సాధ్యం కాకపోవడంతో దానిని మ్యానువల్ గా కట్ చేశారు. మిగతా గేట్లన్నీ పైకి ఎత్తి వచ్చిన వరదను వచ్చినట్టే కిందికి వదిలేస్తున్నారు. దాదాపు వారం రోజులుగా మేడిగడ్డ బ్యారేజీకి పెద్ద ఎత్తున వరద వస్తున్నా.. దెబ్బతిన్న ఏడో బ్లాక్ లోని 20వ పియర్ వద్ద కొత్తగా మళ్లీ ఎలాంటి నష్టం కనిపించలేదు. పూర్తి స్థాయి రిపేర్లు చేయకున్నా మేడిగడ్డ బ్యారేజీ సగర్వంగా నిలబడి తన శక్తేమిటో విమర్శకులకు చాటి చెప్తోంది. 2019 జూన్ లో కాళేశ్వరం ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించారు. అంటే 2019 -20 ఫ్లడ్ సీజన్ వానాకాలం పంటకు కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చింది. ఎగువ గోదావరి పరివాహక ప్రాంతంలోనూ భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులన్నీ నిండి వానాకాలంలో పంటలకు కాళేశ్వరం నీళ్లు అవసరం పడలేదు. 2020 జనవరి నుంచి కాళేశ్వరం పంపింగ్ మొదలు పెట్టారు. ఏప్రిల్ నెల రెండో వారం వరకు అవసరం మేరకు పంపులు నడిపారు. లోయర్ మానేరు డ్యాం నుంచి కాకతీయ కాలువ వంద రోజులకు పైగా నిండుగా ప్రవహించింది. ఎస్సారెస్పీ స్టేజీ -2 చరిత్రలోనే వర్ధన్నపేట, పాలకుర్తి, డోర్నకల్, తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట ప్రాంతాలకు మొదటిసారి సమృద్ధిగా నీళ్లు అందాయి. రైతుల పంటలు చేతికి వచ్చాయి. ఆ తర్వాత వరుసగా 2021, 2022, 2023 సంవత్సరాల్లో ప్రతి యాసంగి సీజన్ లో కాకతీయ కాల్వ వంద రోజులకు పైగా కాళేశ్వరం నీళ్లను కోదాడ వరకు మోసుకెళ్లింది. ఏ ఒక్క రైతు పంట కూడా ఎండిపోలేదు. 2023 అక్టోబర్ లో మేడిగడ్డ బ్యారేజీ కుంగింది. 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. 2024 ఫిబ్రవరి వరకు ప్రాణహితలో మంచి ప్రవాహమే ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చూపించాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ వైఫల్యాన్ని సాకుగా చూపించి దాన్ని పూర్తిగా పక్కన పెట్టేసింది. కేసీఆర్ వాన నీళ్లనే కాళేశ్వరం నీళ్లుగా ప్రచారం చేసి రాజకీయంగా లబ్ది పొందారని కూడా ఆరోపణలు చేసింది. కాళేశ్వరంతో సంబంధం లేకుండానే ఎస్సారెస్పీ స్టేజీ -2కు నీళ్లు ఇచ్చి తీరుతామని గొప్పలకు పోయింది. ఫలితం.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాముల్లోని నీళ్లన్నీ ఖాళీ అయ్యాయి. ప్రభుత్వం మాటలు నమ్మి పంటలు సాగు చేసిన రైతులకు చివరి తడులు అందలేదు. లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారు. ఆఖరికి తాగునీటికి తండ్లాడాల్సిన దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిపెట్టింది. ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉమ్మడి నల్గొండ జిల్లానే కాళేశ్వరం నీళ్లు అందక ఎంతో నష్టపోయింది. మేడిగడ్డ రిపేర్లు చేసేదాకా ప్రతి యాసంగి పంట సీజన్ కు నీళ్లు కన్నెపల్లి పంపుహౌస్ నుంచి ఎత్తిపోయాలని ఇదే రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం కన్నెపల్లి పంపుహౌస్ లోకి గోదావరి వరదను మళ్లించేందుకు రాతికట్ట కట్టాలని కూడా డిసైడ్ అయ్యింది. కాళేశ్వరంపై రేవంత్ సర్కారు కళ్లను కరువు తెరిపిస్తే.. ఈ ఏడాది ఆరంభంలో నెలకొన్న వర్షాభావం వాళ్లను మొదటి రెండు నెల్లోనే భూమిపైకి తీసుకువచ్చింది. ఇంకా వర్షాభావ పరిస్థితులు కొనసాగితే కన్నెపల్లి నుంచి గోదావరి నీళు ఎత్తిపోసి అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లికి అక్కడి నుంచి నందిమేడారం, లక్ష్మీపూర్ మీదుగా మిడ్ మానేరు, లోయర్ మానేరుకు తరలించాలని సర్కారు నిర్ణయించింది. ఈక్రమంలోనే అన్నారం, సుందిళ్లలో నీటి నిల్వకు అవకాశం ఇవ్వాలని ఎన్డీఎస్ఏను కోరాలని డిసైడ్ అయ్యింది. ఏదైనా అనుభవంలోకి వస్తేగాని వాస్తమేంటో బోధ పడదు. ఇప్పుడు రేవంత్ సర్కారుకు జ్ఞానోదయం అయ్యే సమయం వచ్చింది. అందుకే కాళేశ్వరం నీళ్లను మల్లన్నసాగర్ మీదుగా కొండపోచమ్మ సాగర్ నుంచి శామీర్ లేక్ వరకు తీసుకువచ్చి అక్కడి నుంచి ఔటర్ రింగ్ రోడ్డు పక్క నుంచి జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ లను నింపాలనే ప్రణాళికను సిద్ధం చేసింది. ఆ నీళ్లనే మూసీలో పారించి మురికి కూపం నుంచి మూసీని బయట పడేయబోతున్నట్టు చెప్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ లీడర్లు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పెద్దలు, ఆ పార్టీ నాయకులు చెప్పినట్టు కాళేశ్వరం నిరర్ధకం, అవినీతికి కేరాఫ్ అయితే ఆ ప్రాజెక్టు వినియోగానికి ఇన్ని ప్రణాళికలు ఎలా చేస్తారు? అంటే కాళేశ్వరం ప్రాజెక్టును వాళ్లు చూసే దృష్టిలోనే తేడా ఉంది.. ఆ తేడా ఏమిటో వాళ్లకు స్పష్టత వచ్చింది. వాళ్ల కోసమే పది లక్షల క్యూసెక్కుల భారీ ప్రవాహాన్ని తన గుండెల మీద మోస్తూ దిగువకు వదిలేస్తున్న మేడిగడ్డ బ్యారేజీ ఇదిగిదిగో...

# చేసిన అభివృద్ధి,తెచ్చిన నిధుల వివరాలు ఆర్ టి ఎ ద్వారా తెలుసుకోండి

**-ప్రతి ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ ఉద్దేశం**

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళా ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు**

**-మహిళలకు బడ్జెట్ లో ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం...**

**-51మంది కళ్యాణ లక్ష్మీ /షాదీ ముబారక్ చెక్కుల పంపిణి**



ంతరంగాలు /హన్మకొండ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని,ఇందిరమ్మ రాజ్యంలో రానున్న రోజుల్లో మహిళా సాధికారత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం )లో హన్మకొండ మండలానికి సంబదించిన 51మంది లబ్దిదారులకు రూ.5105916 ల కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...చెక్కులు పొందిన మహిళా మణులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రణాళిక బద్దంగా జరగాల్సిన వ్యవస్థను గత పాలకులు నిర్వీర్యం చేశారు అన్ని సర్దుకుంటూ ప్రజారంజక పాలనా లక్ష్యంగా,ఆసెంబ్లీ వేదిక గా ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయాన్నీ గుర్తు చేశారు.జిల్లాలో మొదటి సరిగా మన నియోజకవర్గ పరిధిలో చెక్కులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో మరో 231చెక్కులు అందుబాటులోకి రానున్నాయి.ప్రజలు మాయొక్క నిబద్ధతను,చిత్తశుద్ధిని గమనించాలన్నారు.మొక్కుబడిగా పనిచేసే ఆలోచన నాకు లేదని,మా బాధ్యతగా నేను చేస్తున్నప్పటికీ మీ అవసరాల దృష్ట్యా నన్ను సంప్రదించి పనులు చేసుకోవాలన్నారు.నేను అందుబాటులో లేని క్రమంలో ప్రజా భవన్ లో మీకు సేవ చేసేందుకు మా టీం ఎల్లవేలలో అందుబాటులో ఉంటుంది.రాజేందర్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల బడ్జెట్ లో వరంగల్ కి నిధులు రాలేదని బీజేపీ నాయకులు అనడం సిగ్గు చేటన్నారు.ఈ రోజు సాయంత్రం డి పి ఆర్ టెండర్ కి పిలుస్తున్న విషయం స్థానిక బీజేపీ నాయకులు తెలియదు.హన్మకొండ నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకుని వస్తే బీజేపీ పార్టీ వాళ్లకు కళ్ళు కనిపించడం లేదు.విమర్శించే నోర్లు పనులు చేసినప్పుడు అభినందించే కనీస అవగాహన లేదు.మొదటి సారి ముఖ్యమంత్రి హెూదాలో మహా నగరానికి రేవంత్ రెడ్డి దాదాపు 6 వేల కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, సుందరికరణ అంశాలపై చర్చలు జరిపారు.శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నియోజకవర్గ అభివృద్ధికొరకు దాదాపు 250కోట్ల నిధులు తీసుకుని రావడం జరిగిందని అన్నారు.రాష్ట్ర బడ్జెట్ పై విమర్శించే నాయకులు ఒక్కసారి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గాని,స్మార్ట్ సిటీగా ఉన్నటువంటి వరంగల్ నగరానికి గాని ఏ మేరకు నిధులు కేటాయించారో చెప్పాలన్నారు.నేను చేసిన అభివృద్ధి,తీసుకుని వచ్చిన నిధుల తాలూకా వివరాలు మీరు ఆర్ టి ఎ ద్వారా తెలుసుకోండి.గత పాలకుల నిర్లక్ష్యం వలన ముందుకు సాగని ఖజిపేట బ్రిడ్జి పనులు మళ్ళీ ముందుకు సాగనున్నాయి.చిరకాల కోరికగా ఉన్న కాజిపేట బస్టాండ్ కోసం నిన్న రైల్వే జి ఎం ని కలిసి సుదీర్ఘ చర్చ సాగించడం జరిగింది. జి ఎం సానుకూలంగా స్పందించిన తరుణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే నిధులు మంజూరు చేస్థానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ విజయశ్రీ రజాలి,మాజీ కార్పొరేటర్లు ఇ.నాగరాజు, నెక్కొండ కిషన్, నాయకులు ఇనగాల రాంప్రసాద్, బంక సరళ, బంక సంపత్ యాదవ్,నాయిని లక్ష్మా రెడ్డి, దీపక్ రెడ్డి, ఏ.శివాజీ, సయ్యద్ అఫ్సర్,హన్మకొండ తహసీల్దార్ విజయ్ కుమార్,స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకే "నేరస్థులకు కాదు"

**-శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**-రౌడీ షీటర్లపై 24గంటలు పోలీసుల నిఘా ఉంటుంది**

**-గతంలో ఏమి చేశారో.. ఇక నుంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలి**

**పర్వతగిరి సిఐ శ్రీనివాస్**



తరంగాలు ప్రతినిధి/పర్వతగిరి:

ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకే కానీ నేరస్థులకు కాదని పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని పర్వతగిరి,సంగెం,ఐనవోలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ..మామునూరు ఎసిపి తిరుపతి ఆదేశాల మేరకు రౌడీ షీటర్లను పర్వతగిరి పోలీస్ స్టేషన్ కు పిలిపించి లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగినా, బెదిరింపులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.గతంలో ఏమి చేశారో తెలియదని, ఇక నుంచి సత్ప్రవర్తన కల్గి ఉండాలని హెచ్చరించారు.అల్లర్లు, అలజడులకు పాల్పడిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు.రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సెటిల్మెంట్లు,భూదందాలు, అనవసరమైన పంచాయతీలకు వెళ్లకూడదని హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని తెలిపారు. సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లు ఏలాంటి కేసులు కాకుండా ఉంటే రౌడీషీట్ తీసివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై వెంకన్న, సంగెం ఎస్సై నరేష్,ఐనవొలు ఎస్సై శ్రీనివాస్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసింది..

**-కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బద్రునాయక్**
**-వ్యవసాయంగానికి రాజన్న ఇవ్వడం పట్ల హర్షం**
**-రైతన్నల తరపున ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు**



**బాలానగర్ జులై 26 తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసేలా ఉందని, కాంగ్రెస్ సర్కార్ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో సంతోషించే విషయమని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బద్రు నాయక్ అభిప్రాయపడ్డారు.చిరు వ్యాపారులు మొదలు రైతులు పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయించడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, సాగు, తాగునీటికి, విద్య , వైద్యం కాకుండా సబ్బండ వర్గాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. రూ.2.91లక్షల కోట్ల అంచనాతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో 33వేల కోట్లను కేటాయించినట్టు తెలిపారు. ప్రతి పంచాయితీకి పంచాయితీ భవనం, బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనతో కుంటు పడిన ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టాల్సిన సమస్య తమకు ఎదురైందని ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు చెల్లించలేని స్థితిలో తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. రైతన్నల తరపున ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కలకు బద్రి నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ బడ్జెట్ లో గ్రేటరకు పుష్కలంగా నిధులు





**శేరిలింగంపల్లి జులై 26తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024 లో జీహెచ్ఎంసి హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధులు కేటాయించిన సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్ మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిదేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని ప్రభుత్వం నిజంచేసిందని,ప్రజలకు అభివృద్ధిని మరింత చేరువ చేసేందుకు,సిటీ అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు బడ్జెట్లో రు.10వేల కోట్లు.. మౌళికవసతులకు రు.3,065 కోట్లు.. హెచ్ఎండిఏకు రు.500కోట్లు.. మెట్రో విస్తరణకు రు.600కోట్లా భారీ నిధులు కేటాయించిందని అన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీలో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు పెద్దపిట్ట వేసింది

**-కాంగ్రెస్ నాయకులు చింతకుంట తాండ రాజు నాయక్**
**-రూ.2.91లక్షల కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్**
**-వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయింపు పై హర్షం**



**బాలానగర్ జులై 26 తరంగాలు**
రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలనాగరం మండలం చింతకుంట తండా రాజు నాయక్ పేర్కొన్నారు. వీధి వ్యాపారులు మొదలు రైతులు పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయించడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, సాగు, తాగునీటికి, విద్య , వైద్యం కాకుండా సబ్బండ వర్గాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. రూ.2.91లక్షల కోట్ల అంచనాతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో 33వేల కోట్లను కేటాయించినట్టు తెలిపారు. ప్రతి పంచాయితీకి పంచాయితీ భవనం, బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనతో కుంటు పడిన ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టాల్సిన సమస్య తమకు ఎదురైందని ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు చెల్లించలేని స్థితిలో తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు.

# బదిలీపై వెళుతున్న రికార్డ్ అసిస్టెంట్ మేడం గారికి ఘనంగా వీడ్కోలు

**సిరిసిల్ల జులై 26 తరంగాలు**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించి మండల ప్రజల మరియు ప్రజా ప్రతినిధుల మాజీ ప్రతినిధులు అధికారుల ఆధార అభిమానాలు పొంది నేడు బదిలీపై ముస్తాబాద్ మండలం కు వెళుతున్న సుమలత మేడం గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ నర్మల గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు గారు మరియు గంభీరావుపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏ గదండి స్వామి గారు రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు



ఇండియా ప్రజాబంధు జిల్లా అధ్యక్షులు దోస ల చంద్రం గారు. మండల డిప్యూటీ తహసిల్దార్ అపర్ణ మేడం గారు మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రావణ్ కుమార్ సత్యం సార్, మండల సర్వేయర్ రామాంజనేయులు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విద్య , వైద్యం కాకుండా సబ్బండ వర్గాలకు కూడా బడ్జెట్ కేటాయింపులు

**-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్**
**-రూ.72 వేల 659 కోట్లతో వ్యవసాయ రంగానికి కేటాయింపు**



**రాజాపూర్ జులై 26 తరంగాలు**
విద్య , వైద్య రంగాలకే కాకుండా సబ్బండ వర్గాలకు కూడా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని రాజపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోనెల రమేష్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయించడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, సాగు, తాగునీటికి, విద్య , వైద్యం కాకుండా సబ్బండ వర్గాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. రూ.2.91లక్షల కోట్ల అంచనాతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో 33వేల కోట్లను కేటాయించినట్టు తెలిపారు. ప్రతి పంచాయితీకి పంచాయితీ భవనం, బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తామన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత షూ పంపిణీకి ఎమ్మెల్యే శ్రీకారం

**-జడ్చర్ల ఎమ్మెల్యే "జనంపల్లి" ని ప్రత్యేకంగా అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి**



**జడ్చర్ల జులై 26 తరంగాలు**
జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఈమెరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో 27వేల మంది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉచితంగా షూ కానుకగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అందజేస్తున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చిట్టిన ఎమ్మెల్యే జనం పల్లె అనిరుద్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని సీఎం విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు రవీందర్, గోవింద రాజు, మండల విద్యాశాఖ అధికారి మంజుల దేవి, కమ్యూనిటీ మొబైలైజేషన్ అధికారి బాలు యాదవ్ బైకాని తదితరులు పాల్గొన్నారు. అలాగే జడ్చర్ల నియోజకవర్గంలోని ఎంపిక చేసిన కొంత మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరణ



**తరంగాలు**
**నూతనకల్ జులై 26**
నూతనకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ చదువు ఉన్న లేకపోయినా ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది దానిని వెలికి తీసేందుకే ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. నూతన ఆలోచనలు నూతన పనిముట్లు ఏవైనా ఉన్నట్లయితే వాట్సాప్ ద్వారా 91006 78543 నెంబర్ కు తెలియపరచగలరు గ్రామ సభలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఇంటింటా ఇన్నోవేషన్ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆవిష్కరణలు గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విభిన్న వర్గాల ప్రజల్లో దాగివున్న ప్రతిభను పెంపొందించడంలో ఇంటింటా ఇన్నోవేషన్ ప్రోగ్రాం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఎంపీ ఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు, టి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ స్క్రీన్ మీద

## శ్రీలీల సరికొత్త లీలలు.



ఎప్పుడూ కళకళలాడుతూ కళ్లముందు కనిపించిన అమ్మాయి... ఉన్నపళాన సైలెంట్‌గా ఎక్కడికెళ్లిపోయింది అని ఇక ఎవరూ అనుకోవడానికి లేదు. కాసింత ఆగండి.... మిమ్మల్ని బ్యాక్ టు బ్యాక్ పలకరించడానికే రెడీ అవుతున్నానంటూ హింట్ ఇస్తున్నారు మిస్ శ్రీలీల. సిల్వర్‌స్క్రీన్ మీద ఏం లీలలు చేయడానికి రెడీ అవుతున్నారా అని ఆలోచిస్తున్నారు కదూ.. పదండి చూసేద్దాం...కెరీర్ బిగినింగ్ నుంచే సీనియర్, జూనియర్ అనే తేడా చూడటం లేదు శ్రీలీల. మంచి కాన్సెప్ట్ ఉంటే చాలు... నేను సైన్ చేస్తా అంటూ వరుసబెట్టి సినిమాలు చేశారు. 2023లో ఏ సీజన్‌లో చూసినా మళ్లీ మళ్లీ కనిపించారు శ్రీలీల. ఈ ఏడాది మాత్రం సంక్రాంతితోనే సరిపెట్టుకున్నారు. గుంటూరుకారంలో నటించిన సూపర్‌స్టార్ మహేష్‌తో అప్లాజ్ అందుకున్న ఈ బ్యూటీ, ఆ తర్వాత కొన్నాళ్లుగా సైలెంట్ అయిపోయారు. విజయ్ గోట్‌లో ఆడిపాడే అవకాశం వచ్చినా సున్నితంగా తిరస్కరించారంటూ వార్తలొస్తున్నాయి. మరి ఇప్పుడేం చేస్తున్నట్టు అనుకుంటున్నారా? బాలీవుడ్ ప్రాజెక్టుతో బిజీగా ఉన్నారు ఈ బ్యూటీ. అంతే కాదు, విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు వచ్చే ఏడాది రిలీజ్‌కి రెడీ అవుతాయి. అంతే కాదు, పవర్‌స్టార్‌తో కలిసి వచ్చే ఏడాది పలకరించడానికి కూడా ఈ భామ సిద్ధమవుతున్నారు. పవర్‌స్టార్ సినిమాతో పాటు, ఆయన వీరాభిమాని నితిన్ రాబిన్‌హుడ్‌లోనూ నటిస్తున్నారు ఈ బ్యూటీ. అంతా అనుకున్న ప్రకారం జరిగితే రాబిన్‌హుడ్ ఈ డిసెంబర్‌కి రావాలి. అలా కాని పక్షంలో 2025 క్యాలండర్‌కి ఫిక్సవ్వాలి. వీటన్నిటిని బట్టి 2025లో ప్రతి సీజన్‌లోనూ తన ప్రెజెన్స్ ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు శ్రీలీల. వాటిలో ఏ ఒక్కటి హిట్ అయినా లైఫ్ కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఏమాత్రం తేడా జరిగినా డాక్టర్‌గిరీని సీరియస్‌గా తీసుకోవాల్సిందేనేమో మరి...!




# యూట్యూబ్‌లో రామ్-బోయపాటి సునామి..

## స్కందకు రికార్డు రెస్పాన్స్

భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలైన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తాకొట్టడం సాధారణంగా కనిపించేదే. అయితే థియేటర్లలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకున్నా.. ఓటీటీ, టీవీ, ఇతర ప్లాట్‌ఫాంలలో మంచి స్పందన రాబట్టుకున్నవి కూడా ఉన్నాయి. ఆ జాబితాలోకే వచ్చేసింది మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను టాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని కాంబోలో వచ్చిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద గతేడాది సెప్టెంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. అయితే ఓటీటీ ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లోకి ఎంట్రీ ఇచ్చిన స్కంద సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. మరోవైపు టీవీలో కూడా (స్టార్ మా) స్కంద 8.11 టీఆర్పీని నమోదు చేసినట్టు కూడా వార్తలు వచ్చాయని తెలిసిందే. తాజాగా స్కంద హిందీ వెర్షన్ యూట్యూబ్‌లో 100 మిలియన్ల వ్యూస్ మైల్‌స్టోన్‌కు చేరుకుంది. అంతేకాదు యూట్యూబ్‌లో ప్రీమియర్ అయిన నెలలోనే 1.1 మిలియన్ లైక్స్ వచ్చాయి. స్కంద జూన్ 17న ఒంఛానల్‌లో విడుదలైంది ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. స్కంద సీక్వెల్ కూడా రాబోతుండగా.. తాజా అప్‌డేట్ స్కంద 2పై రామ్ అభిమానుల్లో ఇప్పటినుంచే మరింత క్యూరియాసిటీ పెంచేస్తుంది.

# రైటర్‌గా మారిన

## నటుడు నాని

హాయ్ నాన్న' తో ఇటీవల మంచి విజయాన్ని అందుకున్న నటుడు నాని తదుపరి సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఇదిలాఉండగా, ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. ఆయన రైటర్‌గా మారినట్లు తెలుస్తోంది. 'హిట్ 3' కోసం ఆయన కథ రాస్తున్నారని.. దానిని ఆధారంగా చేసుకుని దర్శకుడు శైలేశ్ కొలను స్క్రిప్ట్ సిద్ధం చేయనున్నారని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల తెలుగులో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల్లో 'హిట్'కు విశేష ప్రేక్షకాదరణ సొంతమైంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఇప్పటికే రెండు చిత్రాలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్నాయి. దర్శకుడిగా శైలేశ్‌కు గుర్తింపు తెచ్చిపెట్టాయి. వీటికి కొనసాగింపుగా 'హిట్ 3' తెరకెక్కించనున్నట్లు దర్శకుడు ఇప్పటికే ప్రకటించారు. ఇందులో నాని హీరోగా కనిపించనున్నారు. అర్జున్ సర్కార్‌గా నటించనున్నారు. అయితే, ఈ చిత్రంలో రానా ప్రతినాయకుడి పాత్ర పోషించనున్నారని సమాచారం. శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నాని ప్రస్తుతం 'సరిపోదా శనివారం' కోసం వర్క్ చేస్తున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. నాని-వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో విభిన్నమైన కథతో తెరకెక్కుతున్న రెండో సినిమా ఇది. ఇందులో నాని మాస్‌లుక్‌లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఈ సినిమా పూర్తైన తర్వాత నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబోలో ఓ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. 'హిట్ 3'ని సైతం త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు, శైలేశ్ కొలను ఈ ఏడాది 'సైంధవ్'తో ప్రేక్షకులను అలరించారు.




# తెలుగువారు కళకు ప్రాధాన్యం ఇస్తారు



## -దేవర విశేషాలను వివరించిన జాన్వీకపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్ అగ్ర హీరో ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. గత నాలుగు రోజులుగా ఆమె తాజా చిత్రం 'ఉలఝ్' సినిమా ప్రమోషన్లో బిజీగా ఉంది. ప్రతి ఇంటర్వ్యూలోనూ తారక్ గురించి ప్రస్తావిస్తోంది. అతని యాక్టింగ్, డాన్స్ గురించి పదేపదే చెబుతోంది. వీరిద్దరూ కలిసి 'దేవర' చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ ఆఖరి దశలో ఉంది. ఈ మేరకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవర సినిమా షూటింగ్ అనుభవాలను షేర్ చేశారు జాన్వీ కపూర్. 'తెలుగువారి పనితీరు నాకు ఎంతో ఇష్టం. వారు కళను, సినిమాను గౌరవిస్తారు వారి వ్యవహారం హుందాగా ఉంటుంది. కథపై నమ్మకంతో పని చేస్తారు. ప్రస్తుతం నేను 'దేవర'లో నటిస్తున్నా. జూనియర్ ఎన్టీఆర్ ఎనర్జిటిక్ హీరో. ఆయన రాగానే సెట్‌కే కళ వస్తుంది. అందరూ ఉత్సాహంగా ఉంటారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో మా ఇద్దరిపై ఓ పాటను చిత్రీకరించారు. తారక్ డాన్స్ వేగాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఎన్టీఆర్ ఒక్క సెకనులో దేన్నైనా నేర్చుకోగలరు. అదే విషయాన్ని నేర్చుకోవడానికి నాకు 10 రోజులు పడుతుంది. ఆయనతో తర్వాత పాట షూటింగ్ కోసం ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నా. దర్శకుడు కొరటాల శివ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. ఏ విషయమైనా సున్నితంగా చెబుతారు. ఆయనతో కలిసి పనిచేయడం ఈజీగా ఉంది' అని అన్నారు. వ్యక్తిగత విషయాల గురించి చెబుతూ 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని నా తల్లిదండ్రులు నేర్పారు. వాళ్లతో పాటు నా ఫ్యాన్స్ నన్ను చూసి గర్వించేలా ఉంటాను. ప్రస్తుతం సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నాను. రిలేషన్ గురించి వెల్లడించే సమయం లేదు. ఇటీవల ఆరోగ్యపరంగా కొంచెం ఇబ్బంది పడ్డాను. ఇప్పుడే కోలుకుంటున్నా' అని జాన్వీ చెప్పారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**